# GOVERNMENT DEGREE COLLEGE, SHANTHINAGAR

Jogulamba Gadwal Dist., Telangana State

## Mana Uru Mana Charitra

MY VILLAGE: Rajoli MANDAL: Waddepally DISTRICT: Jogulamba Gadwal

STUDENT STUDY PROJECT 2022-23

SUBMITTED

TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1 | M Shirisha | 20033089445018 | B.Sc(BZC) |
| 2 | Vineela | 20033089405008 | B.Com(CA) |
| 3 | Shasidhar | 20033089468001 | B.Sc(MPCS) |
| 4 | K Gopi | 20033089129007 | B.A (HEP) |

SUPERVISOR :

P. Jiva Jayaraja Guru

(College Coordinator)

Principal

PRINCIPAL
GOVT. DEGREE COLLEGE,
SANTHINAGAR-509126
JOGULAMBA GADWAL (Dist.)

# భౌగోళిక - నైసర్గిక స్వరూపం :-

రాజోళి గ్రామం తెలంగాణా
రాష్ట్రం, జోగుళాంబ గద్వాల జిల్లా
మరియు రాజోళి మండలానికి చెందినది.
రాజోళి గ్రామంలో మొత్తం 12,489
మంది జనాభా కలరు. అందులో
పురుషుల సంఖ్య 6,424, మరియు
స్త్రీల సంఖ్య 6,065 కలరు.
రాజోళి గ్రామంలో మొత్తం గృహాలు
2,848 కలవు. ఇది సమీప పట్టణమైన
కర్నూలు నుండి 30 కి.మీ. దూరంలో
ఉంది. 2016 అక్టోబరు 11 న చేసిన
తెలంగాణా జిల్లాల పునర్వ్యవస్థీకరణ కు
ముందు ఈ గ్రామం పాత మహబూబ్‌న-
-గర్ జిల్లాలోని వడ్డేపల్లి మండలంలో
ఉండేది. ఇది మండలంలోని పెద్ద
గ్రామాలలో ఒకటి. ఈ గ్రామం
కర్నూలు జిల్లా సరిహద్దు లో ఉంది.

రాజోళి గ్రామంలో నీటి సదుపాయం కొరకు బావులు, వాగులు, కాలువలు, బోర్లు, కలవు. రాజోళి గ్రామంలో రాజోళి డ్యాం కూడా కలదు. గ్రామ ప్రజలు, చుట్టు ప్రక్కల వారు ఈ నీటిని త్రాగటానికి, ముఖ్యంగా వ్యవసాయం కొరకు మరియు నిత్యావసరాల కొరకు ఉపయోగించుకుంటారు.

రాజోళి గ్రామంలో భూమి వినియోగం క్రింది విధంగా ఉంది.

వ్యవసాయేతర వినియోగంలో ఉన్న భూమి - 437 హెక్టార్లు

వ్యవసాయం సాగని బంజరు భూమి - 324 హెక్టార్లు

శాశ్వత పచ్చిక ప్రాంతాలు, ఇతర మేత భూమి - 84 హెక్టార్లు

వ్యవసాయం చేయదగ్గ బంజరు భూమి - 159 హెక్టార్లు


ాగులో లేని భూముల్లో బీడు భూములు
కాలివి - 243 హెక్టార్లు
బంజరు భూమి - 637 హెక్టార్లు
కరంగా విత్తిన భూమి - 1313 హెక్టార్లు
టల సాకర్యం లేని భూమి - 1371 హెక్టార్లు
విధ వనరుల నుండి సాగునీరు లభిస్తున్న
భూమి - 822 హెక్టార్లు.

## ారిత్రక అంశాలు :-

రాజోళి గ్రామం పూర్వ కాలం నుండి
నగా రాజుల కాలం నుండి ఉంది.
పూర్వం గ్రామ పాలన గ్రామ పెద్దల
చేతిలో కాకుండా, రాజుల ద్వారా పరిపాలన
జరిగేది. గ్రామానికి పూర్వం ఉన్న పేరు
ాజవోలు. రాజులు పరిపాలించటం వలన
ి గ్రామానికి రాజవోలు అనే పేరు
వచ్చింది. కాలక్రమేణా రాజవోలు అనే పేరు
రాజోళి గా మార్పు చెందింది.

రాజోళి గ్రామంలో శ్రీ లక్ష్మి వైకుంఠ
నారాయణ స్వామి వారి దేవాలయం
మరియు శ్రీ భ్రమరాంభ
అడివేశ్వర స్వామి వారి దేవాలయాలు
గొప్ప విశిష్టతను కలిగి ఉన్నాయి.

అదే విధంగా గ్రామంలో శ్రీ
నీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయం,
అంబ భవాని అమ్మవారి దేవాలయం,
కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం,
శ్రీ రాఘవేంద్ర స్వామి వారి
దేవాలయం, ఆంజనేయ స్వామి వారి
దేవాలయాలు కూడా ఉన్నాయి. అదే
విధంగా తుంగభద్ర నది మధ్యలో
రాం పాటయ్య స్వామి వారి దేవాలయం
కూడా ఉన్నది. ఈ దేవాలయం
కూడా ప్రత్యేక విశిష్టతను
కలిగి ఉన్నది.



శ్రీ లక్ష్మి వైకుంఠ
నారాయణ స్వామి
వారి దేవాలయం

శ్రీ లక్ష్మి వైకుంఠ నారాయణ
స్వామి వారి దేవాలయం తుంగభద్ర
నది ఒడ్డున ఉన్నది. ఈ దేవాలయం
రాజుల కాలం నాటి నుండి నేటి
వరకు కూడా ఉన్నది. ఈ దేవాలయం
మొత్తం రాతి తో నిర్మించబడి ఉన్నది.
దేవాలయం లోని విగ్రహాలు పంచలోహాల-
-తో తయారు చేయబడి ఉంటాయి.
స్వామి వారికి తొలి ఏకాదశి, ముక్కోటి
ఏకాదశి మరియు ఏరువాక పూర్ణిమ
పండుగ రోజున ప్రత్యేక పూజలు
జరుగుతాయి. పండుగ రోజు గ్రామ
ప్రజలు దేవాలయానికి వెళ్ళి పూజలు
చేసుకుంటారు. అదే విధంగా ఏరువాక
పూర్ణిమ పండుగ రోజు స్వామి
వారి ఊరేగింపు కూడా జరుగుతుంది.
ఊరేగింపు కొరకు స్వామి వారికి
రథం కూడా ఏర్పాటు చేస్తారు. రథాన్ని
రంగు రంగుల పూలతో అలంకరిస్తారు.
దేవాలయంలో పూజలు ముగిసిన
తరువాత సాయంత్రం నుండి
మరుసటి రోజు తెల్లవారు జాము వరకు

ఊరేగింపు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేస్తారు.

అదే విధంగా తుంగభద్ర నది మధ్యలో రాంపాటయ్య దేవాలయం ఉంది. దేవాలయంలో శివుడు కొలువై ఉన్నాడు. దేవాలయంలో శివ లింగానికి అభిషేకం చేయుటానికి పాము స్వయంగా నీటిని తీసుకు వస్తుందని ప్రజల నమ్మకం. ఈ దేవాలయం కూడా చాలా ఏళ్ళ క్రితం నుండి మరియు నేటికి కూడా రాజోళి గ్రామంలో ఉంది. తొలి ఏకాదశి మరియు ముక్కోటి ఏకాదశి, మహా శివరాత్రి నాడు స్వామి వారు ప్రత్యేక పూజలు అందుకుంటారు.

రాజోళి గ్రామంలోని గ్రామ ప్రజల జీవన విధానం ఒకప్పుడు మంచిగా ఉండేది కాదు. కుల, మత భేదాలు ఉండేవి. కాని ఇప్పుడు మాత్రం గ్రామ ప్రజల జీవన విధానంలో కొద్ది పాటి మార్పులు వచ్చాయి. ఇప్పుడు గ్రామ ప్రజల జీవన విధానం చాలా చక్కగా ఉంది. ఎవరికి వారు వారికి తోచిన

పని చేసుకుంటున్నారు. వివిధ రకాల కుల మతాల వారు ఉన్నప్పటికి గ్రామంలోని ప్రజలు కలిసి మెలసి ఉంటారు. పరిస్థితులను బట్టి గొడవలు పడినా, అర్థం చేసుకుని వాటిని సరిది.ద్దుకునే గుణాన్ని కలిగి ఉంటారు. మరియు ఒకరికి ఒకరు వారికి చేతనైన సహాయాన్ని చేసుకుంటారు. ఏదైనా కష్టం వస్తే అందరూ కలిసి, ధైర్యంతో ఉండి వచ్చిన కష్టాన్ని తీర్చుకుంటారు. కలిసి ఉంటే - కలదు సుఖం అన్న నినాదం తో ముందుకు సాగి జీవనం కొనసాగిస్తారు. కుల, మత వ్యత్యాసాలు లేకుండా ఒకరికి ఒకరు అండగా ఉంటారు. ఒకరికి ఒకరు సహాయాన్ని చేసుకుంటారు.

## ఆర్థిక అంశాలు :-

రాజోళి గ్రామంలో నల్ల రేగడి, ఎర్ర రేగడి భూములు కలవు. గ్రామంలో ఉన్న భూమిని బట్టి పంటలను పండించేవారు. గ్రామంలో అధికంగా వరి, మిరప, పత్తి, జొన్న వంటి పంటలను అధికంగా పండించేవారు. పంట కోసం కావలసిన సరుకును సమీప దూరంలో ఉన్న కర్నూలు పట్టణం నుంచు కొనుగోలు చేస్తారు. అదే విధంగా వ్యవసాయానికి కావలసిన నీటిని కాలువలు, బోర్లు ద్వారా వినియోగించుకుంటారు. కాలానికి అనుకూలంగా కూడా పంటలను పండిస్తారు. కాలానుగుణంగా క్యాబేజి, మొక్కజొన్న, శనగ, వేరు శనగ, కందులు వంటి పంటలను పండిస్తారు. రైతులు అనుకున్న విధంగానే ఒక్కోసారి లాభాన్ని పొందుతారు. ఒక్కోసారి అధిక వర్షాల వలన

వారికి నష్టం కూడా జరుగుతుంది. ఆశించిన విధంగా ఫలితాలు ఉండవు.

గ్రామ ప్రజలు వారి మొదట కులాన్ని బట్టి కుల వృత్తులను కలిగి ఉండేవారు. మా గ్రామంలో SC, ST, BC కులాల వారు ఉంటారు. వారు వారి మొదట కుల వృత్తులను కలిగి ఉన్నారు. చేనేత కార్మికులు మగ్గం వృత్తిని, కమ్మరి వారు కుండలు తయారు చేయుటం, చాకలి వారు బట్టలు ఉతకటం, వంట వృత్తులను కలిగి ఉండేవారు. మరియు రైతులు వ్యవసాయం చేసేవారు. ఈ కులవృత్తులు నేటికి కూడా మా గ్రామంలో కలవు. రాజోళి గ్రామం చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి. రాజోళి గ్రామంలో 50% వరకు మగ్గాలు నేస్తారు. రాజోళి గ్రామంలో చేనేత వస్త్రాలయం కూడా కలదు.

రాజోళి గ్రామంలో ప్రభుత్వ మరియు
ప్రైవేటు పాఠశాలలు కలవు.
పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం
త్వరగా అందలేదని చెప్పుకోవాలి.
గ్రామానికి విద్యుత్ సౌకర్యం చాలా
ఆలస్యంగా వచ్చింది. కాని ఇప్పుడు
మాత్రం ప్రతి ఒకరి ఇంట్లో
విద్యుత్ దీపాలు ఉన్నాయి. ప్రస్తుతం
పాఠశాలలకు కూడా విద్యుత్
సౌకర్యం అందింది. గ్రామంలో 24
గంటల పాటు ఉంటుంది. అదే
విధంగా మా గ్రామంలో వీధి
దీపాలు కూడా వీధి వీధికి
ఉన్నాయి. వీధి దీపాలు ఉండటం
వలన గ్రామ ప్రజలు రాత్రి పూట
భయం లేకుండా నడవగలుగుతున్నారు.
విద్యుత్ ను ఆదా చేయుటం కోసం
మా గ్రామంలో సాయంత్రం ఆరు
గంటల నుండి ఉదయం ఆరు

గంటల వరకు వాటి దీపాలను వెలిగిస్తారు.

ఒకప్పుడు రాజోలి గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ చక్కగా లేనప్పటికి ప్రస్తుతం మాత్రం చాలా చక్కగా ఉంది. మురికి నీరు కూడా ఇండ్ల దగ్గర వదులుకోరు. కాలువలు ఉన్నాయి. గ్రామంలో ప్రజలు దోమల బారిన పడకుండా బ్లీచింగ్ పౌడర్ ను కూడా చల్లుతున్నారు. అదే విధంగా చెత్తను చెత్తబండి ద్వారా స్వీకరిస్తున్నారు. కరోనా సమయంలో కూడా ఊరి పట్ల బాధ్యతను కలిగి ఉండి. తమను తాము రక్షించుకొని మమ్మల్ని కూడా రక్షించారు.

ఒకప్పుడు గ్రామ ప్రజల జీవన
స్థితి చాలా కష్టంగా ఉండేది.
గ్రామంలో కావాలంటే ఏ వస్తువు
కూడా సరిగ్గా లభించేది కాదు.
కాని ఇప్పుడు మాత్రం మా
ఊరిలో ప్రతి ఒక వస్తువు
కూడా లభిస్తుంది. ఏవైనా సరే
అందుబాటులో ఉంటాయి. అప్పుడు మా
ప్రక్కన పట్టణమైన కర్నూలు కి
వెళ్ళవలసి వచ్చేది. అదే విధంగా
మా గ్రామానికి బస్సు కూడా
ఉండేది కాదు. ఇప్పుడు గ్రామ
పరిస్థితులు చక్కబడి, గ్రామం
అభివృద్ధి చెంది మా ఊరు కు
బస్సు సౌకర్యం లభించింది.
అదే విధంగా గ్రామ ప్రజల
జీవన విధానం కూడా మారింది.
గ్రామ ప్రజల స్థితి గతులు
కూడా మారాయి.

## సామాజిక అంశాలు :-

రాజోళి గ్రామంలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు అనే వివిధ రకాల కులాల వారు ఉన్నప్పటికి వారి మధ్య ఎటువంటి కుల, మత భేదాలు లేకుండా ప్రేమ, అనురాగాలతో ఒకరికి ఒకరు అన్యోన్యతతో ఉంటారు. కష్ట సమయంలో ఒకరికి ఒకరు కుల, మత భేదాలు లేకుండా ఏకమత్యంగా ఉంటారు. ఒకరితో ఒకరు ప్రేమతో పలకరించుకుంటారు. తేనె పూసిన కత్తుల వలె ఉండకుండా మంచిగా ఉంటారు. ఇరుగు పొరుగు వారి మధ్య కూడా మంచి బంధుత్వం, స్నేహత్వం ఉంటుంది. కుటుంబ సభ్యుల లాగా కలిసిపోయే గుణాన్ని కలిగి ఉంటారు.

# సాంస్కృతిక అంశాలు :-

రాజోళి గ్రామంలో శ్రీ భ్రమరాంబ అడివేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద ప్రతి సంవత్సరం శివరాత్రి జరిగినప్పటి నుండి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. స్వామి వారి కళ్యాణం కూడా జరుగుతుంది. రాజోళి గ్రామంలో జాతర ఘనంగా జరుగుతుంది. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా వస్తారు. స్వామి వారికి రథాన్ని ఏర్పాటు చేస్తారు. రథాన్ని రంగు రంగుల అలంకరణ చేస్తారు. మామిడాకు-పూలతో -లు కడతారు.



సాయంత్రం రథోత్సవం జరిగేటప్పుడు ఊరి ప్రజలంతా దేవాలయానికి చేరుకుని రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారు. మా ఊరి జాతరను 15 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. మా ఊరి జాతరలో ఆడవారి షాపింగ్ కోసం గాజుల దుకాణాలు, వంట అవసరాల కోసం వంట సామాగ్రి, చిన్న పిల్లల కోసం బొమ్మలు, తిను బండారాలు, రంగుల రాట్నం వంటి వాటిని కూడా ఏర్పాటు చేస్తారు.

అదే విధంగా, ముఖ్యంగా జాతర సమయంలో బండ లాగుడు పోటీలు(చిన్న బండ, పెద్ద బండ), ట్రాక్టరు పోటీలు, కబడ్డీ పోటీలు నిర్వహించి గెలిచిన వారికి దాతలు డబ్బును బహుమతిగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో చుట్టుప్రక్కల గ్రామాల వారు చురుకుగా పాల్గొంటారు.









జాతర జరగటానికి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తమ వంతుగా డబ్బును సహాయం చేస్తారు. చుట్టు ప్రక్కల గ్రామాలలో రాజోళి జాతర అధిక ప్రాధాన్యతను సంతరించుకున్నది.

అదే విధంగా రాజోళి గ్రామంలో వినాయక చవితి ని 11 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. మరియు వినాయక నిమజ్జనం కూడా ఘనంగా చేస్తారు. దసరా సమయంలో నవరాత్రి పూజలు, దీపావళి, సంక్రాంతి, శ్రీరామ నవమి, ఉగాది, ఏరువాక పూర్ణిమ వంటి పండుగలను కూడా జరుపుకుంటారు. గ్రామం బాగు కోసం గ్రామ దేవతల పండుగను కూడా చేస్తారు. ఈ గ్రామ దేవతల పండుగ ను ప్రతి 9 ఏళ్ళకు ఒకసారి చేస్తారు. అదే విధంగా మా గ్రామంలో ప్రతి 12 ఏళ్ళకు ఒకసారి తుంగభద్ర నది సమక్షంలో పుష్కరాలు కూడా 12 రోజులు గొప్పగా జరుగుతాయి.

## రాజోళి గ్రామంలోని కవులు :-

పూర్వ కాలంలో అనగా రాజుల కాలంలో మా గ్రామంలో కవులు ఉండేవారు.

### 1. రాజవోలు సుబ్బరాయ కవి :-

రాజవోలు సుబ్బరాయ కవి మహబూబ్‌నగర్ జిల్లా (నేటి గద్వాల జిల్లా) లో తుంగభద్రా నదికి ఉత్తరాన విలసిల్లిన రాజవోలు (నేటి రాజోళి) ప్రాంతానికి చెందిన కవి. 17 వ శతాబ్దానికి చెందినవాడు. రాజవోలు ప్రభువైన ముష్టిపల్లి వేంకట భూపాలుడికి సమకాలికుడు. ఆరు వేల నియోగి బ్రాహ్మణుడు. అపస్తంభ-సూత్రుడు. శ్రీవత్స గోత్రుడు. సంస్కృతాంధ్ర-ములందు సమాన పాండిత్యం కలవాడు. -శయన జయవిజయాభ్యుదయం అను ఆరు ఆశ్వాసాల ప్రబంధాన్ని రచించాడు. ఈ ప్రబంధాన్ని రాజులకు ఇవ్వడానికి ఇష్టపడని కవి, తనకెంతో ఇష్టమైన రాజోళి గ్రామంలో వెలసిన వేంకటేశ్వర స్వామికి అంకితమి-చ్చాడు, ఈ కవి పరాశర వేంకటభట్టు, రమణార్యులు తమ గురువులని చెప్పుకున్నారు.

పింగళి సూరన స్ఫూర్తితో జయవిజయాభ్యుదయం రాయడం వలన అది కళాపూర్ణోదయం ను పోలి ఉంటుందని కూడా చెప్పుకున్నారు.

రచనలు :-

1. చిత్రాంగదా పరిణయం
2. గరుడాంజనేయ సంవాదం
3. సుదంత పరిణయం
4. కృష్ణార్జున సంవాదం (ద్విపద).

## 2. ముష్టిపల్లి వేంకట భూపాలుడు :-

ముష్టిపల్లి వేంకట భూపాలుడు గద్వాల జిల్లాలోని గద్వాల సంస్థానం లో విలీనమైన రాజవోలు (నేటి రాజోళి) ప్రాంతానికి చెందిన ప్రభువు. రాజకవి. 17 వ శతాబ్దికి చెందినవాడు. పాకనాటివారు. మిడిమిళ్ళ గోత్రజులు. ముష్టిపల్లిని ఇంటి పేరుగా కలిగినవారు. గద్వాల సంస్థాన ప్రభువులకు బంధువులు.

రచనలు :-


1. దివ్యదేశ మహాత్మ్య దీపిక
2. రాజవోలు వేంకటేశ్వర శతకం
3. వేంకటేశ్వర కీర్తనలు.


ఒకప్పుడు రాజోళి గ్రామంలో నిరక్షరాస్యులు అధికంగా ఉండేవారు. కాని ఇప్పుడు మాత్రం చాలా వరకు అక్షరాస్యులే. వేరే ప్రాంతాలకు వెళ్ళి కూడా చదు-వుకుంటున్నారు. అదే విధంగా చదువుకున్న వారు అధికంగా ఉన్న వారికి ఉద్యోగం మాత్రం దొరకటం లేదు. అందుకోసం మా గ్రామంలో నిరుద్యోగులకు అవకాశాన్ని ఉద్యోగంలో కల్పించడం కోసం కంప్యూటర్ కు సంబంధించి ఉచిత శిక్షణ కూడా ఇవ్వటం జరుగుతుంది.

## తెలంగాణా ఉద్యమం - పునర్నిర్మాణం :-

తెలంగాణా ఉద్యమం చాలా ఏళ్ళ పాటు సాగింది. తెలంగాణా కోసం చాలా మంది గొప్ప వ్యక్తులు చాలా కృషి చేసారు. తెలంగాణా కోసం చాలా మంది పోరాటం చేసారు. చివరికి తెలంగాణా ను సాధించుకున్నారు. తెలంగాణా వచ్చిన తర్వాత మా గ్రామంలో చాలా మార్పులు వచ్చాయి. తెలంగాణా లో ఇంటింటికి భగీరథ మిషన్ ద్వారా కొళాయిలు కూడా వచ్చాయి.

చేనేత మగ్గం





రాజోళి డ్యాం

## ఈ సమాచారం సేకరించుటం కోసం మేము సంప్రదించిన వ్యక్తులు :-

"గ్రామ చరిత్ర" సమాచారం
సేకరించటం కోసం మేము మా
తల్లిదండ్రులను సంప్రదించాము. మరియు
మా ఊరిలో ఉన్న వయోవృద్ధుల ద్వారా
కొంత సమాచారాన్ని సేకరించాము. పూర్తి
సమాచారం కోసం గ్రామ సర్పంచ్ మరియు
V.R.O ను సంప్రదించాము.